# సీమవార్త

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

శుక్రవారం 6 నవంబర్ 2026


# ఓటు వేసిన ఎం.ఎస్ రాజు ఫ్యామిలీ.



మడకశిర నవంబర్ 5 సీమ వార్త.

శాసన సభ్యులు, టీటీడీ బోర్డ్ మెంబర్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎం. ఎస్. రాజు తన స్వగ్రామం అనంతపురం జిల్లా శింగనమల మండలం అలంకరాయని పేట నందు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు ను వినియోగించుకొన్నారు.

# జగన్ అడ్డాలో పెట్రోల్ బాంబులు....!!

**.... పరిషత్ పోరులో పౌరుషాల బాంబులు.**

**.....ఉద్రిక్తతల మధ్య పోలింగ్ ప్రశాంతం.**

**... ఎరిపల్లిలో పెట్రోల్ బాంబులతో దాడులు.**

**ఎంపీ అవినాష్ రెడ్డి ని అడ్డుకున్న పోలీసులు.**

పులివెందుల నవంబర్ 5 (సీమ వార్త):

పులివెందుల నియోజకవర్గంలో గురువారం ఉద్రిక్తత మధ్య పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పలు గ్రామాల్లో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆర్. తుమ్మలపల్లిలో రాళ్ల దాడిలో వైసీపీ కార్యకర్త కృష్ణారెడ్డి గాయపడ్డారు. పార్నపల్లెలో పోలింగ్ ఏజెంట్ల విషయంలో వివాదం చెలరేగగా, ఎంపీ అవినాష్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. గుండ్ల కుంట లోనూ ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఎర్రిపల్లిలో పోలీసుల తీరుపై ఆరోపణలు వచ్చాయి. దీంతో సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎరిపల్లి గ్రామంలో స్థానికేతరులు వచ్చారంటూ వైసీపీ శ్రేణులు పెట్రోల్ బాంబులతో దాడులకు దిగారు. ఇరువర్గాలు పరస్పరం రాళ్లు కర్రలతో దాడులకు ఉపక్రమించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చదరగొట్టడంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ స్వల్ప సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.







# ఓడినా ఒప్పుకోం.. మాదే గెలుపు..!!

**.....స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం ఘోర విఫలం.**

**.....ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు.**

పులివెందుల నవంబర్ 5 (సీమ వార్త):

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆరోపించారు. స్థానిక జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నామినేషన్ పర్వం మొదలుకొని ఎన్నికల పూర్తయ్యే వరకు టిడిపి నాయకులు అనేక అక్రమాలు అరాచకాలకు పాల్పడ్డారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఓటమి పాలైనా.. తమ దృష్టిలో అది ఓటమి కాదని, నైతికంగా విజయం వైసీపీదేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్, జెడ్పీటీసీ, మండల పరిషత్ ఎన్నికల నిర్వహణలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నామినేషన్ల దశ నుంచి పోలింగ్ ముగిసే వరకు టీడీపీ నాయకులు అడ్డదారులు తొక్కారని ఆరోపించారు. ప్రజాబలంతో గెలవలేమని తేలిపోవడంతో పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేశారని మండిపడ్డారు. పోలీసులు సైతం అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరించారన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ఓటర్లను అడ్డుకోవడం, వైసీపీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం, దాడులకు పాల్పడటం వంటి ఘటనలు ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థను అపహాస్యం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా విచ్చలవిడిగా దొంగ ఓట్లు వేసి టీడీపీ నాయకులు గెలుపొందారని ఆరోపించారు. ఇన్ని అక్రమాలు, అడ్డంకులు, అరాచకాల మధ్య వచ్చిన ఫలితాలను ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా చూడలేమని అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల్లో అధికారికంగా ఓటమి ఎదురైనా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన వైసీపీదే అసలైన నైతిక విజయమని ఆయన స్పష్టం చేశారు.



# ఆధ్యాత్మిక కేంద్రాన్ని అభివృద్ధి చేయండి..!!

**.....పుట్టపర్తి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని... మంత్రి నారాయణకు వినతి.**

**.... పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మేకల ఈశ్వర, పత్తి చంద్రశేఖర్, తొట్ల గంగాధర్.**

పుట్టపర్తి నవంబర్ 5 సీమ వార్త.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసి ద్విశాలువతో ఘనంగా సత్కరించిన పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ బోయ మేకల ఈశ్వర్, తొట్ల గంగాధర్ , పత్తి చంద్రశేఖర్.ఈ సందర్భంగా పుట్టపర్తిలో నిర్వహించనున్న శ్రీ సత్యసాయి జయంతి వేడుకల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, అదేవిధంగా పుట్టపర్తి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మంత్రి నారాయణ ని కోరడం జరిగింది.ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందిన పుట్టపర్తిని మరింత సుందరంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



# బొమ్మన హాల్ మండలంలో.... 76.22 శాతం పోలింగ్ నమోదు







.....నేమకల్లులో అత్యధికంగా 80.99 శాతం..
బొమ్మనహాల్‌లో అత్యల్పంగా 68.37 శాతం

**బొమ్మనహాల్, నవంబర్ 5 (సీమవార్త):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బొమ్మనహాల్ మండలంలో గురువారం నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి 47 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 46,808 మంది ఓటర్లు ఉండగా, వారిలో 35,676 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండలవ్యాప్తంగా 76.22 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. గ్రామాల వారీగా పోలింగ్ శాతం వివరాలు:నేమకల్లు -- 2,152 ఓట్లకు 1,743 ఓట్లు (80.99%),బండూరు -- 3,471 ఓట్లకు 2,777 ఓట్లు (80.01%),గోవిందవాడ -- 5,502 ఓట్లకు 4,335 ఓట్లు (78.79%),బొల్లనగుడ్డం -- 3,964 ఓట్లకు 3,115 ఓట్లు (78.58%),కొలగానహళ్లి -- 2,441 ఓట్లకు 1,921 ఓట్లు (78.70%), ఉద్దేహాల్ -- 3,933 ఓట్లకు 3,058 ఓట్లు (77.75%), ఉంతకల్లు -- 3,144 ఓట్లకు 2,397 ఓట్లు (76.24%), సింగనహళ్లి -- 2,844 ఓట్లకు 2,159 ఓట్లు (75.91%),ఉప్పరహాల్ -- 2,099 ఓట్లకు 1,592 ఓట్లు (75.85%), దర్గా హోన్నూరు -- 4,974 ఓట్లకు 3,733 ఓట్లు (75.05%), లింగదహాల్ -- 2,295 ఓట్లకు 1,734 ఓట్లు (75.56%), కురువల్లి -- 3,660 ఓట్లకు 2,728 ఓట్లు (74.54%), శ్రీధరఘట్ట -- 2,399 ఓట్లకు 1,697 ఓట్లు (70.74%), బొమ్మనహాల్ -- 3,930 ఓట్లకు 2,687 ఓట్లు (68.37%)మండలంలోని గ్రామాల వారీగా పరిశీలిస్తే నేమకల్లులో అత్యధికంగా 80.99 శాతం పోలింగ్ నమోదైంది. బండూరు గ్రామం 80.01 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. బొల్లనగుడ్డం, కొలగానహళ్లి, గోవిందవాడ గ్రామాల్లోనూ 78 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. మండల కేంద్రం బొమ్మనహాల్‌లో అత్యల్పంగా 68.37 శాతం పోలింగ్ నమోదైంది.మొత్తం ఓటింగ్‌లో 17,842 మంది పురుషులు, 17,834 మంది మహిళలు కలిపి 35,676 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టడంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. ఎన్నికల సిబ్బంది విధులు సమర్థవంతంగా నిర్వహించగా, పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగిసినట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు.

# పోలీసుల పహారాలో ప్రజాస్వామ్య ఎన్నికల పండుగ







ఎన్నికల అధికారులకు, పోలీసు యంత్రాంగానికి మండల ప్రజల కృతజ్ఞతలు

చెన్నేకొత్తపల్లి మండలంలో 79.46 శాతం పోలింగ్ నమోదు

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**చెన్నేకొత్తపల్లి నవంబర్ 05 (సీమ వార్త ):** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గురువారం చెన్నేకొత్తపల్లి మండలంలోని ఒక జడ్ పి టీ సి అలాగే 13 ఎంపీటీసీ స్థానాలకు గాను 5 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం అయిన సంగతి తెలిసినదే.మిగతా ఒక జడ్ పి టీ సి అలాగే 8 ఎంపీటీసీ స్థానాలకు మండలంలోని 42 పోలింగ్ కేంద్రాలలో 37358 ఓటర్లకు గాను 29685 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 79.46 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ఎన్నికల అధికారులు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో చేపట్టిన పటిష్ట చర్యల ఫలితంగా చెన్నేకొత్తపల్లి మండలంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసుల గట్టి బందోబస్తు మధ్య పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఎన్నికల నిర్వహణలో పోలీసులు చూపిన అప్రమత్తత, క్రమశిక్షణ, సమయస్ఫూర్తి అభినందనీయమని పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయడంతో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మరోవైపు ఎన్నికల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన ఎన్నికల సిబ్బంది సేవలు ప్రశంసనీయం. ఈ ఎన్నికల్లో చెన్నేకొత్తపల్లి మండలంలో 79.46 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించిన ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడానికి కృషి చేసిన ఎన్నికల అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు,డి.ఎస్.పి. సి ఐ.లు,అలాగే ఎస్ఐలు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మండల ప్రజల తరఫున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలిచిన పోలీసులకు, ఎన్నికల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించిన అధికారులకు చెన్నేకొత్తపల్లి మండల ప్రజల తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు.తెలియ చేసారు.

## ప్రశాంత వాతావరణ ములో జరిగిన జడ్ పీ టీ సీ, యంపీ టీ సీ ఎన్నికల పోలింగ్..

ప్రత్యేక నిగా ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ....

ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కును వినియోగించు కున్న మహిళలు, వృద్దులు....






**రొద్దం నవంబర్ 05(సీమవార్త)** మండల ము లో గురువారం జరిగిన జడ్ పీ టీ సీ, యంపీ టీ సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావారణము ప్రశాంతంగా జరిగాయి. వారియొక్క ఓటు హక్కును ఎలాంటి ఇబ్బంది లేకుండా మహిళలు, వృద్దులు, వికలాంగులు తదితరులు ప్రశాంతగా వినియోగించు కున్నారు.ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 31096ఓట్లు పోలు కాగా 15361మంది మహిళలు ఓటును వియోగించుకోగ పురుషులు 15735మంది పురుషులు ఓటును వినియోగించు కున్నారు.అందులో భాగంగా 76.14శాతము పోల్ జరిగినట్లు యంపీ డీ ఓ ఆనంద్ కుమార్ తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ఆర్య వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నాగలి రాజు, యు హనుమంత రెడ్డి, కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బోయ వన్నూరస్వామి.



**డి.హీరేహాల్, నవంబర్ 5 (సీమవార్త):** మండలంలో గురువారం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్‌లో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆర్య వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నాగళ్లి రాజు, రాయదుర్గం మార్కెట్ యార్డు చైర్మెన్ హనుమంత రెడ్డి తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేశారు. కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బోయ వన్నూరస్వామి సైతం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన అనంతరం బోయ వన్నూరస్వామి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బందిని పోలింగ్ సరళి, ఓటర్ల హాజరు, ఎన్నికల ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా తాగునీరు, క్యూలైన్ల నిర్వహణతో పాటు ఓటర్లు సౌకర్యవంతంగా ఓటు వేసేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని బోయ వన్నూరస్వామి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, అర్హులైన ప్రతి ఓటరూ పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజలందరూ దీపావళి పండుగ రోజు అప్రమత్త ఉండాలి .

అగ్నిమాపక అధికారి ఎం. నరసింహులు.



**ధర్మవరం నవంబర్ 05 సీమ వార్త ;** దీపావళి పండుగ రోజున ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు జరగవని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని అగ్నిమాపక అధికారి ఎం నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుటుంబంలోని పిల్లలు టపాసులు పేల్చినప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి వద్ద ఉండాలని, కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు, భారీగా శబ్దం వచ్చే టపాసులను ఇంటికి దూరంగా కాల్చాలని తెలిపారు. అదేవిధంగా దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వివిధ సంబంధిత అధికారులు కూడా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రతి షాపుకు మధ్య కొంత గ్యాప్ ఉండాలని, ఇసుకతో పాటు వాటర్ కూడా ఉండాలని తెలిపారు. అంతేకాకుండా ఫైర్ పరికరాలు కూడా తప్పనిసరిగా ఉంచుకోవాలని తాము వ్యాపారస్తులకు చెప్పామని తెలిపారు. కావున ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో అప్రమత్తంగా ఉండి దీపావళి పండగను విజయవంతంగా చేసుకోవాలని కోరుతున్నామన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రికి నూతన రేడియోలజిస్ట్ వైద్యురాలు నియామకం.

పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి రజిత .



**ధర్మవరం నవంబర్ 5 సీమ వార్త;** ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన రేడియాలజిస్ట్ డాక్టర్ గా బి.రజిత పదవీ బాధ్యతలు స్వీకరించారు. రజిత స్వగ్రామం ధర్మవరం మండల పరిధిలోని ఓబులాయనపల్లి తెలిపారు. తాను అనంతపురం, ఆత్మకూరు, బుక్కరాయసముద్రం ప్రభుత్వ ఆసుపత్రి లలో వైద్యురాలిగా పని చేస్తూ. అనంతరం రేడియాలజిస్ట్ గా తాను పీజీ పూర్తి చేశానని, తదుపరి రేడియాలజిస్ట్ వైద్యురాలిగా ధర్మవరం ప్రభుత్వాసుపత్రిలో చేరడం జరిగిందని తెలిపారు. ధర్మవరం ప్రజలకు ఎల్లవేళలా నా సేవలు అందిస్తానని తెలిపారు. రోగుల యొక్క ఆరోగ్యమే నా లక్ష్యము అని వారు స్పష్టం చేశారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిప్పేంద్ర నాయక్ తో పాటు ఆసుపత్రిలోని వైద్యులు, నర్సులు, హెడ్ నర్సులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న....స్వతంత్ర జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు.

.....కొత్తపల్లి మహేంద్ర, కొత్తపల్లి బాబురావు



**బొమ్మనహాల్, నవంబర్ 5 (సీమవార్త):** బొమ్మనహాల్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్‌లో స్వతంత్ర జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి మహేంద్ర కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రానికి కుటుంబ సభ్యులతో చేరుకున్న ఆయన ఓటు వేశారు. అనంతరం పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను పరిశీలించి, ఎన్నికల సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

## ధర్మవరం రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.



**ధర్మవరం నవంబర్ 5 సీమ వార్త;** ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లోఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రిసెప్షన్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బందికి కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల విధులను ముగించుకొని వచ్చిన సిబ్బంది రిసెప్షన్ కేంద్రంలో అందజేయాల్సిన ముఖ్యమైన నివేదికలు , బ్యాలెట్ బాక్స్ లకు సంబంధించి చేసిన ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఎన్నికల విధులకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ భూపాల్ రెడ్డి, ధర్మవరం తహసీల్దార్ దేవరాజ్, డీడీఓ శ్రీనివాసులు, ధర్మవరం ఎంపీడీఓ వెంకటేశు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్.

:-80.87 శాతం నమోదు.



**పెనుకొండ నవంబర్ 5సీమవార్త.** మండల వ్యాప్తంగా 8 ఎంపీటీసీ లు, ఒక జడ్పీటీసీ స్థానానికి గురువారం ఎన్నికలు జరుగగా ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా పోలీసులు పెద్ద ఎత్తు న బందోబస్తు నిర్వహించారు.మండల వ్యాప్తంగా 23256 మంది ఓటర్లు ఉండగా 9556 పురుషులు,9252 మహిళలు తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు.సమస్యాత్మక గ్రామాలైన మునిమడుగు, నాగలూరు, మావటూరు, కురుబవాండ్లపల్లిలో ఓటర్లు తమ ఓటు వినియోగించుకోవటానికి ఉ త్సకతో ఉదయం 7 గంటల నుంచే బారులు తీరారు.మండల వ్యాప్తంగా 18808 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.80.87శాతం పోలింగ్ నమోదైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు లు పెద్ద ఎత్తున బందో బస్తు ఏర్పాటు చేశారు.

## మండలంలో ప్రశాంతంగా జడ్పిటిసి,ఎంపిటిసిల ఎన్నికలు

గట్టి బందోబస్తు నిర్వహించిన మదకశిర సీఐ రాజకుమార్, ఎస్సై వలిభాష

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి, ఎంపీడీవో



**అమరాపురం నవంబర్ 5 సీమవార్త** అమరాపురం మండలంలో జెడ్పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలు గురువారం ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల దాకా ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా 79.95 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫీజుల్లా ఎంపీడీవో రామారావు తెలిపారు. మండల వ్యాప్తంగా ఒక జడ్పిటిసి, 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 56పోలింగ్ బూత్ లను అధికారులు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 47231 వేలు ఉండగా 23599 పురుష ఓటర్లు,23632 మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం 47,231 ఓటర్లు ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 37763 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగా మూడు జోన్ల ద్వారా ప్రత్యేక రూట్లను ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి కృషి చేశారు. ముఖ్యంగా మడకశిర సీఐ రాజకుమార్, అమరాపురం ఎస్సై వలిభాషల పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును నిర్వహించారు.ప్రస్తుతం అమరాపురం మండలంలో 16 ఎంపిటిసి స్థానాలకు గాను టిడిపి అభ్యర్థులు 16 మంది, వైకాపా అభ్యర్థులు 16 మంది, జాతీయ కాంగ్రెస్ పార్టీ08మంది, సిపిఐ02, జనసేన01, స్వతంత్ర అభ్యర్థి01 వంతున మొత్తం 44 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా మడకశిర రూరల్ సీఐ రాజకుమార్, ఎస్సై వలిభాషలు తమ సిబ్బందితో పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లను చేశారు. 56 పోలింగ్ కేంద్రాలలో జరిగిన ఎన్నికల బూత్ లను మడకశిర పట్టణంలోని ఒకేషనల్ కళాశాలలో భద్రపరచడానికి ఎన్నికల సిబ్బందితో పాటు పోలీసుల బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో తరలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హనుమంతు, మండల వ్యవసాయ అధికారి మంజునాథ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ ఫాల్ ఎంఈఓ2 వెంకటరమణ నాయక్ లు పాల్గొన్నారు.

## కారు--బైకు ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు



**బొమ్మనహాల్, నవంబర్ 5 (సీమ వార్త):** బొమ్మనహాల్ మండలంలోని డి.వన్నూరు గ్రామ సమీపంలో గురువారం కారు, బైకు ఢీకొన్న రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన కురుబ మల్లికార్జున (21) తీవ్రంగా గాయపడ్డాడు. ఇతను కురుబ పర్వతయ్య కుమారుడిగా స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గురైన కారు ఉంతకల్లు గ్రామానికి చెందిన వ్యక్తిదిగా సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి, గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు

## బర్కత్ ను అభినందించిన మంత్రి.



**పెనుకొండ నవంబర్ 5సీమవార్త.** మున్సిపల్ ఎన్నికలలో బాగంగా 23 కౌన్సిలర్లు గెలిసి ప్రత్యర్థులకు ఎక్కడ అవకాశం ఇవ్వకుండా క్లీన్ స్వీప్ చేసి ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించి మంత్రి సవితను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అలాగే మైనార్టీ వర్గానికి చెందిన 8 వ వార్డు లో తన ప్రత్యర్థులను మట్టి కరిపించి 265 ఓట్ల మెజార్టీ తో గెలుపొందిన సయ్యద్ బర్కత్ ను ప్రత్యేకంగా మంత్రి నారాయణ అభినందించాడు.యువకుడు, ఉత్సాహ వంతుడు ఇలాగే పార్టీ కి విధేయుడు గా ఉంటు మంత్రి సవిత సహకారంతో ముందుకు సాగాలని కౌన్సిలర్ బర్కత్ కు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్.



**పెనుకొండ నవంబర్ 5 సీమవార్త.** మండల వ్యాప్తంగా గురువారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభంమై 5 గంటలకు ముగిసింది. మండల వ్యాప్తంగా 23,256 మంది ఓటర్లు ఉండగా 18808 ఓటర్లు మ ఓటు హక్కు వినియోగించుకున్నారు.80.87 శాతం ఓటింగ్ జరిగినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

## తమ ఓటు హక్కును వియోగించు కున్న వైసీపీ యంపీ టీ సీ అభ్యర్థి టీ నరహరి...



రొద్దం నవంబర్ 05(సీమవార్త)రొద్దం మండల ములో గురువారం జరిగిన యంపీ టీ సీ , జడ్ పీ టీ సీ ఎన్నికల్లో పెద్దమంతూర్ వైసీపీ యంపీ టీ సీ అభ్యర్థి టీ. నరహరి మరియు మాజీ సర్పంచ్ జే. రవికుమార్,మాజీ డీలర్ ఓ. నరసింహ మూర్తి, స్థానిక నాయకులు యు పీ. నరసింహ మూర్తి, యు. అశ్వర్థనారాయణ,వారియొక్క ఓటు ను వినియోగించు కున్నారు.

## ఓటు హక్కును వినియోగించు కున్న టీ డీ పీ కన్వీనర్, యంపీ టీ సీ అభ్యర్థి ...




**రొద్దం నవంబర్ 05(సీమవార్త)** రొద్దం మండలము టీడీపీ కన్వీనర్ యమ్. నరహరి మరియు పెద్దమంతూర్ యంపీ టీ సీ అభ్యర్థి పూజారి నాగరాజు గురువారం జరిగిన యంపీ టీ సీ, జడ్ పీ టీ సీ ఎన్నికల్లో భాగంగా తన సొంత గ్రామము పెద్దమంతూర్ లో యమ్. నరహరి, మరియు చెరుకూరు గ్రామములో పూజారి నాగరాజు వారియొక్క ఓటు హక్కును వినియోగించు కున్నారు. అలాగే వారితో పాటుపీ యమ్. శంకర్, జీ. రాము, టీ. రామకృష్ణ, టీ. వెంకటేశులు, అలాగే మాజీ డీలర్ రామకృష్ణ, ప్రస్తుతం డీలర్ టీ. గోపీ వారు కుడా వారి యొక్క ఓటు హక్కును వినియోగించు కున్నారు.

## తాడిపత్రి రూరల్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్.. ప్రజలకు పోలీసుల కృతజ్ఞతలు



**తాడిపత్రి, నవంబర్ 5 సీమ వార్త:** తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ చేపట్టిన భద్రతా చర్యలకు ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు మరియు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు పూర్తిస్థాయిలో సహకరించారు. ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ, పోలీస్ శాఖ సూచనలు మరియు ఎన్నికల నియమావళిని గౌరవించి సహకరించడం అభినందనీయం. ప్రజలు, రాజకీయ నాయకులు, అభ్యర్థులు, ఎన్నికల అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారుల సమష్టి సహకారం వల్ల పోలింగ్ ప్రక్రియ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా తాడిపత్రి రూరల్ పోలీస్ శాఖ తరఫున సీఐ నారాయణ రెడ్డి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ముదిగుబ్బలో ప్రశాంతంగా ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ పోలింగ్

మండల వ్యాప్తంగా 75.57 శాతం పోలింగ్ నమోదు.. పటిష్ట బందోబస్తు ఏర్పాటు



**ముదిగుబ్బ నవంబర్ 5 సీమ వార్త** ముదిగుబ్బ మండల వ్యాప్తంగాఒక జడ్పీటీసీ, 17ఎంపీటీసీ స్థానాలకు నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల పరిధిలో మొత్తం 75.57 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఉదయం నుంచి ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అర్బన్ సీఐ కె. రామసుబ్బయ్య, రూరల్ సీఐ సునీత ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సమస్యాత్మక ప్రాంతాలు, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రం ఎదుట వైసీపీ శ్రేణుల నిరసన మండల కేంద్రంలోని ఓ పోలింగ్ కేంద్రంలో రిగ్గింగ్ జరిగిందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోలింగ్ కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ రామసుబ్బయ్య హుటాహుటిన అక్కడికి చేరుకుని నిరసనకారులతో మాట్లాడారు. ఏదైనా అన్యాయం జరిగిందని భావిస్తే పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేయాలని సూచించి వారికి నచ్చజెప్పారు. దీంతో అక్కడ నెలకొన్న ఉద్రిక్తత సద్దుమణిగి పరిస్థితి అదుపులోకి వచ్చింది. మొత్తం మీద స్వల్ప నిరసన మినహా మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్.

:-80.87 శాతం నమోదు.





**పెనుకొండ నవంబర్ 5సీమవార్త.** మండల వ్యాప్తంగా 8 ఎంపీటీసీ లు, ఒక జడ్పీటీసీ స్థానానికి గురువారం ఎన్నికలు జరుగగా ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా పోలీసులు పెద్ద ఎత్తు న బందోబస్తు నిర్వహించారు.మండల వ్యా ప్తంగా 23256 మంది ఓటర్లు ఉండగా 9556 పురుషులు,9252 మహిళలు తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు.సమస్యాత్మక గ్రామాలైన మునిమడుగు, నాగలూరు, మావటూరు, కురుబవాండ్లపల్లిలో ఓటర్లు తమ ఓటు వినియోగించుకోవటానికి ఉ త్సకతో ఉదయం 7 గంటల నుంచే బారులు తీరారు.మండల వ్యాప్తంగా 18808 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.80.87శాతం పోలింగ్ నమోదైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ శివప్రసాద్, సీఐ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసు లు పెద్ద ఎత్తున బందో బస్తు ఏర్పాటు చేశారు.

## స్థానిక సంస్థల పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**అమరాపురం నవంబర్ 5 సీమవార్త** మండల పరిధిలోని బసవనపల్లి, ఆలదపల్లి, హలుకూరు, అమరాపురం,హేమావతి గ్రామాలలో గురువారం జరిగిన స్థానిక సంస్థల జడ్పిటిసి,ఎంపిటిసిల ఎన్నికల పోలింగ్ సరళిని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పోలీస్ స్టేషన్లో వద్ద పరిశీలన చేసి స్థానిక నాయకులతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్నటువంటి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పలు సూచనలు సలహాలనుంచి ఎన్నికల గురించి స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలన్నారు. ప్రజలకు వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అభ్యర్థులు రాఘవేంద్ర,ఎం నాగరాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కేఎన్ఎం రత్నమ్మ నరసింహామూర్తి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, నాయకులు కే ఎన్ ఎం శివకుమార్ యాదవ్, కేఎన్ఎం సురేష్ కుమార్ యాదవ్,దాదాపీర్, అదేవిధంగా వివిధ పోలీస్ స్టేషన్లో వద్ద ఉన్న టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులు బసవనపల్లి అభ్యర్థి నాగమణి, ఆలదపల్లి హలుకూరు ఎంపిటిసి అభ్యర్థులు ప్రభావతీ శ్రీనివాస్,ఆనంద్ కుమార్, హేమావతి అభ్యర్థులు జలజాక్షి జయకుమార్, వనజా శివశంకర్, నారాయణప్పలను సంప్రదించి ఎన్నికల సరళని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## రాప్తాడు ఘటనలో ధైర్య సాహసాలు చూపిన సాకే లక్ష్మికి జాతీయ సాహస బాలల పురస్కారం.

అందించాలని రాష్ట్రపతికి మంత్రి సత్యకుమార్ యాదవ్ లేఖ.



**ధర్మవరం నవంబర్ 5 సీమ వార్త;** రెవెన్యూ డివిజన్ పరిధిలోని రాప్తాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని గోపికపై జరిగిన దాడి ఘటనలో తన స్నేహితురాలిని కాపాడేందుకు ప్రాణాలకు తెగించి దుండగుడిని ఎదుర్కొన్న మరో విద్యార్థిని సాకే లక్ష్మి అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. తన ప్రాణాలకు ప్రమాదం ఉందని తెలిసినా వెనుకడుగు వేయకుండా స్నేహితురాలికి రక్షణగా నిలవడం గొప్ప మానవత్వానికి నిదర్శనమని ప్రశంసించారు. ఈ నేపథ్యంలో సాకే లక్ష్మి ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించాలని కోరుతూ నవంబర్ 1వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంత్రి సత్యకుమార్ యాదవ్ లేఖ రాశారు. లక్ష్మికి తగిన జాతీయ సాహస బాలల పురస్కారం (నేషనల్ బ్రేవరీ అవార్డు ) అందించాలని లేఖలో సిఫార్సు చేశారు. ఆపద సమయంలో తన భద్రతను సైతం లెక్కచేయకుండా తోటి విద్యార్థిని ప్రాణాలను కాపాడేందుకు లక్ష్మి చేసిన ప్రయత్నం అభినందనీయమని, ఆమె ధైర్యం, సమయస్ఫూర్తి, నిస్వార్థ సేవ దేశంలోని విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని మంత్రి పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన లక్ష్మి తన సాహసంతో మానవత్వం, ధైర్యం, బాధ్యత వంటి గొప్ప విలువలను చాటిచెప్పిందని, ఇది ఆమె ధైర్య సాహసాలకు నిదర్శనమని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ముదిగుబ్బ నవంబర్ 5 సీమ వార్త** ముదిగుబ్బ మండల కేంద్రంలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న మార్కెట్ యార్డ్ చైర్మన్



**డి.హీరేహాల్, నవంబర్ 5 (సీమవార్త):** మండల పరిధిలోని గోడిసలపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్‌లో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ యు. హనుమంతరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామంలోని పోలింగ్ కేంద్రానికి కుటుంబ సభ్యులతో చేరుకుని ఓటు వేశారు. అనంతరం అక్కడ జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించి, విధుల్లో ఉన్న ఎన్నికల సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## డి.హీరేహాల్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు

....78.82 శాతం పోలింగ్ నమోదు.. మహిళా ఓటర్లలో అధిక స్పందన

పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఓటు వినియోగం




**డి.హీరేహాల్, నవంబర్ 5 (సీమవార్త):** డి.హీరేహాల్ మండలంలో గురువారం నిర్వహించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి ఓటర్లు ఉత్సాహంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది. ఉదయం పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఆసక్తి చూపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేయగా, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఓటింగ్ ప్రక్రియ అంతటా అధికారులు పర్యవేక్షిస్తూ ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేసేలా చర్యలు చేపట్టారు. మండలవ్యాప్తంగా మొత్తం 37,100 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 18,478 మంది పురుషులు, 18,617 మంది మహిళలు, ఐదుగురు ఇతర ఓటర్లు ఉన్నారు. గురువారం జరిగిన పోలింగ్‌లో మొత్తం 29,241 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండలంలో 78.82 శాతం పోలింగ్ నమోదైంది. ఓటింగ్ వివరాలను పరిశీలిస్తే 18,478 మంది పురుష ఓటర్లకు గాను 14,481 మంది ఓటు వేయడంతో 78.37 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే 18,617 మంది మహిళా ఓటర్లకు గాను 14,760 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 79.28 శాతం పోలింగ్ నమోదైంది. ఇక ఐదుగురు ఇతర ఓటర్లు ఉండగా, వారిలో ఎవరూ ఓటు వేయలేదు. మొత్తం పోలింగ్ గణాంకాల్లో మహిళా ఓటర్ల భాగస్వామ్యం పురుషుల కంటే ఎక్కువగా నమోదైంది. పురుషుల కంటే మహిళా ఓటర్లు 0.91 శాతం అధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మహిళా ఓటర్ల నుంచి మంచి స్పందన కనిపించింది. మొత్తంగా డి.హీరేహాల్ మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన జడ్పీటిసి, ఎంపీటీసీ ఎన్నికలు....

### మండల వ్యాప్తంగా 75 శాతం పోలింగ్.

**గాండ్లపెంట, నవంబర్ 5 సీమవార్త....** మండల వ్యాప్తంగా గురువారం నిర్వహించిన ఏడు ఎంపీటీసీ ఒక జడ్పీటిసి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు మినహా మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు , మహిళలు, పురుషులు గురువారం ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మండలంలోని కమతంపల్లి పోలింగ్ కేంద్రం వద్ద స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. స్థానిక జిల్లా పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని కదిరి ఆర్డీవో కళావతి పర్యవేక్షించారు. అదేవిధంగా కటారు పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎన్నికల సరళిని కదిరి ఆర్డిఓ సందర్శించారు. మండలంలోని జివిపి తండా, తాళ్లకాల్వ, వేపరాల, చామాలగొంధి, కురుమామిడి, రెక్క మాను, గొడ్డు





వెలగల, తుమ్మలబైలు, టి .పెద్ద తండా, మల్ల మీద పల్లి, తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటలకే ఎన్నికల సరళి ముగిసింది. ఈ పోలింగ్ కేంద్రాల్లో కేంద్రాల్లో 75 నుంచి 80 శాతం పోలింగ్ నమోదయినట్లు ఆయా పోలింగ్ కేంద్రాల అధికారులు తెలియజేశారు. మండల వ్యాప్తంగా 82.40 పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి మోహన్ రామ్ తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఏజెంట్ల సమక్షంలో సంబంధిత పోలింగ్ అధికారులు బ్యాలెట్ బాక్స్ లను సీజ్ చేసి కదిరి పట్టణంలోని స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు.

ఈ ఎన్నికలు మొత్తం మీద ప్రశాంతంగా జరగడంతో సంబంధిత అధికారులు, పోలీసులు ఊపిరిపించుకున్నారు. మండల వ్యాప్తంగా 26 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఎన్నికల సందర్భంగా స్థానిక ఎస్సై సుమతి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరసింహులు, ఎంపీడీవో రామకృష్ణ, జోనల్ అధికారులు షాదాబ్, కృష్ణ నాయక్ ఇతర పోలింగ్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## సోమందేపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



**సోమందేపల్లి నవంబర్ 5 సీమ వార్త** మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురానా పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు.ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు పరిస్థితులనుపర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఓటర్లు తమ ఓటును నిర్భయంగా వచ్చి వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## సోమందేపల్లిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పెనుకొండ ఆర్డీఓ



**సోమందేపల్లి నవంబర్ 5 సీమ వార్త** సోమందేపల్లి మండలంలో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ పరిశీలించారు. పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మి, ఎస్ఐ సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న.. జన సేన నేత అనిల్ యాదవ్.



**గోరంట్ల నవంబర్ 05 సీమ వార్త** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి లభించిన అమూల్యమైన ఆయుధం. మన భవిష్యత్తును, మన ప్రాంత అభివృద్ధిని నిర్ణయించే ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలి. గురువారం గోరంట్ల మండలం భూదిలి గ్రామంలో నా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్తగా ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల ఓటింగ్

### ఓడి చెరువులో 80.45 శాతం ఓటింగ్

### ఉదయమే బారులు తీరిన ఓటర్లు

### సాయంత్రం వరకు కొనసాగిన ఓటింగ్



**ఓబులదేవరచెరువు (నవంబర్6)సీమ వార్త:**స్థానిక సంస్థల ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది.మండల వ్యాప్తంగా 45 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఉదయం 07:00గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేంద్రనాథ్ రెడ్డి మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటు వేసేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టారు. రిటర్నింగ్ అధికారి... మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేస్తూ ఓటర్లకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు సూచనలు ఇచ్చారు. ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. పోలింగ్ బూత్ కు 100 మీటర్లకు దూరంగా ప్రజలను దూరంగా ఉంచి బూతులు వద్ద ఎలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు.అలాగే మండల కేంద్రమైన ఓడి చెరువు,కొండకమర్ల, గౌనిపల్లి లలో దుకాణాలు మూయించి ఓటర్లకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.మండలంలో మొత్తం 39,449 ఓటర్లు కాగా 31,749 పోల్ అయ్యాయి. ఇందుకుగాను 80.45 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. అయితే గతంలో జరిగిన ఎటువంటి ఎన్నికల్లోను ఇంత భారీ మొత్తంలో పోలింగ్ శాతం నమోదు కావడం ఇదే మొదటి సారి కావడం విశేషం. మండల వ్యాప్తంగా పోలింగ్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి గట్టి బందోబస్తు తన సిబ్బందితో చేపట్టారు. ఏది ఏమైనప్పటికీ మండలంలో సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు,పోలీసులు, సిబ్బంది,ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## వృద్ధుడి మృతి హత్య ఆరోపణ: ఇద్దరిపై కేసు.

**పావగడ: నవంబర్ 5 సీమ వార్త.** పావగడ:: వృద్ధుడు హత్య చేయబడ్డాడని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో పావగడ పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. మడకశిర తాలూకా డి.ఈచలడ్డి గ్రామానికి చెందిన గంగరామప్ప (66) మృతుడు. కుమారుడు రాధాకృష్ణ ఫిర్యాదు ప్రకారం, దొమ్మతమరి గ్రామానికి చెందిన ఓబులమ్మ, ఆమె సోదరుడు శ్రీనివాసులు తండ్రి మృతికి కారణమని ఆరోపించారు. ఫిర్యాదులో పేర్కొన్నట్లు, జులై 9న శ్రీనివాసులు గంగరామప్పను దొమ్మతమరికి తీసుకెళ్లాడు. ఆ రోజు రాత్రి ఇంట్లో మృతి చెందాడు. మృతదేహంపై గాయాలు ఉన్నాయని ఆరోపించారు. ఇంతకుముందు మడకశిర పోలీస్ స్టేషన్ లో అనుమానాస్పద మృతిగా కేసు నమోదైంది. తర్వాత ఫైలు పావగడ స్టేషన్ కు బదిలీ అయింది. పోలీసులు ప్రాథమిక విచారణ చేసి, నవంబర్ 4న కుమారుడి నుంచి లిఖితపూర్వక ఫిర్యాదు తీసుకున్నారు.ఈ మేరకు పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## మాగే చెరువులో ఓటర్ స్లిప్పుల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్

**సోమందేపల్లి నవంబర్ 5 సీమ వార్త** మండల కేంద్రంలోని మాగే చెరువు పంచాయతీలో ఓటర్ స్లిప్పులను ఫొటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్న ఘటన చర్చనీయాంశంగా మారింది. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ కొందరు ఫోన్లతో లోపలికి వెళ్లి ఫొటోలు తీస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఫ్యాన్ గుర్తుకే నా ఓటు అంటూ ఓటర్ స్లిప్పుల ఫొటోలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## సోమందేపల్లిలో దొంగల హల్‌చల్.. లారీలో డీజిల్ చోరీ



**సోమందేపల్లి నవంబర్ 5 సీమ వార్త** సోమందేపల్లి మండలంలోని ఎన్‌హెచ్-44 జాతీయ రహదారిపై బుధవారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. బెంగళూరు నుంచి తాడిపత్రికి వెళ్తున్న లారీని డ్రైవర్ జగదీష్ నిద్ర రావడంతో రోడ్డు పక్కన నిలిపి నిద్రపోయాడు. ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని దుండగులు లారీలోని డీజిల్‌ను దొంగిలించారు. రహదారిపై ఇలాంటి చోరీలను అరికట్టేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని డ్రైవర్లు, ప్రజలు కోరుతున్నారు.

## రంగేపల్లిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్



**సోమందేపల్లి నవంబర్ 5 సీమ వార్త** మండల కేంద్రంలోని రంగేపల్లి గ్రామంలో పోలీస్ బందోబస్తు లేకపోవడంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓటు వేసేందుకు వెళ్లే ఓటర్ల వద్దకు కొందరు అభ్యర్థులు వెళ్లి ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా రంగేపల్లిలో తక్షణమే పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.

## ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శిడాక్టర్ డి. శ్రీనివాసమూర్తి



**మడకశిర నవంబర్ ఐదు సీమ వార్త** నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం జరిగిన ఎన్నికల సరళిని టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పర్యవేక్షించారు. మాజీ జెడ్పీటీసీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గురువారం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలంలో మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన డాక్టర్ డి. శ్రీనివాసమూర్తి , వివిధ పోలింగ్ కేంద్రాల వద్ద నాయకులు, కార్యకర్తలకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తంగా ఉంటూ, పార్టీ విజయానికి సమన్వయంతో కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

## లేపాక్షిలో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీటీసీ అభ్యర్థి చంద్రకళ ఆనంద్ కుమార్



**లేపాక్షి నవంబర్ 5 సీమ వార్త :** లేపాక్షి మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి ఎం. చంద్రకళ ఆనంద్ కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. లేపాక్షిలోని పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఆమె ప్రజాస్వామ్య పద్ధతిలో తన ఓటు వేశారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివచ్చారు.ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు,

### 84.68% పోలింగ్ నమోదు,





**తాడిమర్రి నవంబర్ 5 (సీమ వార్త)** మండల వ్యాప్తంగా గురువారం నిర్వహించిన జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి, జడ్పీటీసీ స్థానంతో పాటు తొమ్మిది ఎంపీటీసీ స్థానాల్లో భారీగా పోలింగ్ నమోదయింది. ఉదయం ఏడు గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రానికి తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 84.68% నమోదు కావడంతో గెలుపు తమదే అంటూ ప్రధాన పార్టీల అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో శనివారం జరగనున్న కౌంటింగ్ పై మండల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## లేపాక్షిలో ప్రశాంతంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు.. ఓటు హక్కు వినియోగంలో ఓటర్ల ఉత్సాహం

**లేపాక్షి నవంబర్ 5 సీమ వార్త :** లేపాక్షి మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మండలవ్యాప్తంగా ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచే గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల సందడి కనిపించింది. యువత నుంచి వృద్ధుల వరకు ప్రజలు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో తమ వంతు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. మండలవ్యాప్తంగా అధిక ఓటింగ్ శాతం నమోదు కావడం విశేషంగా నిలిచింది. ప్రశాంతంగా ఎన్నికలు ముగియడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం అభ్యర్థుల భవితవ్యం ఓటర్ల తీర్పుపై ఆధారపడి ఉండటంతో ఫలితాల కోసం రాజకీయ వర్గాలు, గ్రామ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## వైయస్సార్సీపి కౌన్సిలర్లుగా గెలిచిన వారికీ కేతిరెడ్డి శుభాకాంక్షలు.



**ధర్మవరం నవంబర్ 05సీమ వార్త ;** ధర్మవరం పట్టణంలోని మున్సిపాలిటీకి వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు గా గెలిచిన వారందరినీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తన స్వగృహంలో శుభాకాంక్షలు తెలియజేశారు. 41వవార్డు మారుతీనగర్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీచేసి"గెలుపొందిన తరువాత కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కలిసి శాలువాతొ సత్కరించి, పుష్పగుచ్ఛం ఇచ్చి, స్వీట్స్ తినిపించారు.ఈకార్యక్రమంలో41వవార్డుకౌన్సిలర్ గా గెలిచిన శ్రీమతి యర్రగుంట్లభాగ్యలక్ష్మి, బదన్నపల్లికేశవరెడ్డి,చందనరెడ్డి,హరిప్రియరెడ్డి,అనిల్ రెడ్డి,దేవరకొండ రమేష్,క్రిష్ణారెడ్డి,శివరాయల్, సుధాకర్,శేఖర్, రాజారెడ్డి, క్రిష్ణమూర్తి,శంకరరెడ్డి,అనిల్ రెడ్డి,దాసరిశివ,ప్రసాద్ వార్డువైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళానాయకురాళ్లు ,కార్యకర్తలు పాల్గొన్నారు. సందర్భంగా కౌన్సిలర్ గా కౌన్సిలర్ గా గెలుపొందిన శ్రీమతి యర్రగుంట్ల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు వార్డులొ కొళాయిల ద్వారా మంచినీటిని రెండు రోజులకు ఒక్కసారి వదులుతూ,అర్హులైన వారందరికి పింఛన్లు,ఇంటిస్థలాలు,ఇల్లుకట్టుకోవడానికి హౌసింగ్ పధకం,రోడ్లు,కాలువలు,విద్యుత్తు స్తంబాలు ,వీధి లైట్లు ,చిన్నపిల్లలకు అంగన్వాడీసెంటర్లు,ప్రజలందరికి అందుబాటులో ఉండి నేనుచేసిన సేవలే నన్ను ప్రజలందరూ ఆశీర్వదించి-నాపైనమ్మకంఉంచి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించారని ఆనందాన్ని వ్యక్తం చేశారు.,కావున 41వవార్డు ప్రజలకు ఏ విధమైన కష్టమొచ్చిన వారి కుటుంబసభ్యురాలిగా భావించి వారి కష్టాలను తీరుస్తానని,గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## ప్రశాంతంగా ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలపోలింగ్



**మడకశిర నవంబర్ ఐదు సీమ వార్త** స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కార్యక్రమంలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలలో పోలింగ్ ముగిసే సమయానికి మండలాల వారీగా పోలింగ్ శాతాన్ని అధికారులు వివరించారు. నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలం -- 79.95% గుడిబండ మండలం -- 85.56% రొళ్ల మండలం -- 87.70% , అగళి మండలం -- 87.45% మడకశిర మండలం -- 84.66% జరగడంతో మడకశిర నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

# అవినాష్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే

= టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

**పులివెందుల నవంబర్ 5 (సీమ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలేనని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి వ్యాఖ్యానించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అల్లర్లు సృష్టించడం ఆ నెపాన్ని తమపై నెట్టాలని ప్రయత్నించడం అవినాష్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఎన్నికల ప్రక్రియను అడ్డుకునే లక్ష్యంతోనే పులివెందుల మండలం ఎర్రిపల్లి గ్రామంలో జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా పథకం ప్రకారం పెట్రోల్ బాంబులతో దాడులకు పాల్పడ్డారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆరోపించారు. అరాచకాలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది వైసీపీ నాయకులేనని,



ఇప్పుడు తమకేమీ తెలియనట్లు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నల్లపురెడ్డిపల్లెలో తమ నాయకుడు విజయకుమార్‌రెడ్డిపై దాడి చేసి ఆయన వాహనాలను ధ్వంసం చేశారని ఆరోపించారు. వేముల మండలంలో టీడీపీ నేత బాలస్వామిరెడ్డి దాడులకు పాల్పడ్డారంటూ వైసీపీ నేతలు ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు చోటుచేసుకున్న పరిణామాలను ప్రజలు గమనించారని పేర్కొన్నారు. అరాచకాలకు పాల్పడింది ఒకవైపు వారేనని అయినప్పటికీ, ఆ నెపాన్ని టీడీపీపై నెట్టేందుకు అవినాష్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మరోవైపు ఎన్నికల్లో తమకు అన్యాయం జరిగిందంటూ కోర్టును ఆశ్రయించామని అవినాష్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు సాధ్యమైనన్ని ఆటంకాలు సృష్టించారని బీటెక్ రవి ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన వెల్లడించారు.

## గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరం



**పులివెందుల, నవంబర్ 5 (సీమ వార్త):**ఆడపిల్లల హక్కులను పరిరక్షిస్తూ, లింగ వివక్షను నిర్మూలించేందుకు పి.సి. ఆ పి.ఎన్.డి.టి. చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. ఖాజా మొనుద్దీన్ సూచించారు. గురువారం పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆయన ఆధ్వర్యంలో సబ్ డిస్ట్రిక్ట్ స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, లింగ ఎంపికకు ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, స్కానింగ్ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రికార్డుల నిర్వహణ, తనిఖీలు, చట్ట ఉల్లంఘనల నివారణపై చర్చించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీకాంత మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల వివక్షను తొలగించి, వారికి సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. ఆర్.ఎం.ఓ. డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు చట్ట నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం పి.సి. ఆ పి.ఎన్.డి.టి. చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలని, ప్రభుత్వ శాఖలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి బాలికల హక్కులను పరిరక్షించాలని పేర్కొన్నారు.

## తాళ్లమాపురం ఎంపీటీసీ ఎన్నికకు ఓటర్ల నుంచి విశేష స్పందన



**ప్రొద్దుటూరు, నవంబర్ 5, ( సీమ వార్త ):** ప్రొద్దుటూరు మండలంలోని తాళ్లమాపురం ఎంపీటీసీ స్థానానికి నిర్వహించిన ఎన్నికల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొత్తం 3,709 ఓట్లకు గాను 2,976 ఓట్లు పోలయ్యాయి. దీంతో 80.23 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు ప్రజాస్వామ్య ప్రక్రియపై చూపిన ఆసక్తి ఈ పోలింగ్ శాతంలో ప్రతిబింబించింది. ముఖ్యంగా మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేశారు. మూలవారిపల్లెలో మొత్తం 818 ఓట్లు పోలవగా, 385 మంది పురుషులు, 433 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు 48 మంది అధికంగా ఓటింగ్‌లో పాల్గొనడం విశేషం. తాళ్లమాపురం ఎంపీటీసీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదు కావడంతో ఎన్నికల అధికారులు ఓటింగ్ వివరాలను వెల్లడించారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి



**మదకశిర నవంబర్ 5 సీమ వార్త** మండల పరిధిలోని గంగులవాయిపాళ్యం పంచాయతీ కేంద్రంలో ఓటు వేసిన సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరా రెడ్డి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా గంగులవాయిపాళ్యం పంచాయతీ కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి క్యూలైన్‌లో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరా రెడ్డి . ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## పోలింగ్ బూత్‌లపై ఎమ్మెల్యే జేసీ స్పెషల్ ఫోకస్!

టెలికాన్ఫరెన్స్‌తో పోలింగ్ పర్యవేక్షణ.. క్యాడర్‌కు దిశానిర్దేశం



**తాడిపత్రి, నవంబర్ 5 సీమ వార్త:** తాడిపత్రి నియోజకవర్గంలో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌పై ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే మినిట్ టు మినిట్ ఫాలోఅప్ చేస్తూ ప్రతి బూత్‌లోని పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, బూత్ ఇన్‌చార్జ్‌లతో నిరంతరం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏ మండలంలో ఎంత శాతం పోలింగ్ జరిగింది, ఏ బూత్‌లో ఓటింగ్ నెమ్మదిగా సాగుతోంది, ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నాయో ఆరా తీశారు. ఎక్కడ ఓటింగ్ శాతం తక్కువగా ఉందో అక్కడ వెంటనే ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రప్పించేలా చర్యలు తీసుకోవాలని క్యాడర్‌కు సూచనలు ఇస్తున్నారు. ముఖ్యంగా మహిళా ఓటర్లు, వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేయడానికి వచ్చే సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, వారికి అవసరమైన సాయం అందించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని, ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏవైనా సమస్యలు తలెత్తినా, అధికారుల నుంచి సహకారం అందకపోయినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని క్యాడర్‌కు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ఓటింగ్ శాతాన్ని పెంచేలా కృషి చేయాలని, ప్రతి ఓటు కీలకమని ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే నిరంతర పర్యవేక్షణతో క్యాడర్‌లో ఉత్సాహం పెరిగింది. బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు నాయకులు అప్రమత్తమై ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించడంలో నిమగ్నమయ్యారు.

## డివైడర్లు, పార్కుల అభివృద్ధిపై మున్సిపల్ ప్రత్యేక దృష్టి



**ప్రొద్దుటూరు, నవంబర్ 5, (సీమవార్త):** ప్రొద్దుటూరు పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నగర దీపికలకు మొక్కల పెంపకం, సంరక్షణ బాధ్యతలు అప్పగించాలని మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆదేశించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల డివైడర్లు, మున్సిపల్ పార్కుల్లో మొక్కల సంరక్షణకు ప్రాంతాల వారీగా విధులు కేటాయించాలని మున్సిపల్ ఇంజనీర్‌కు సూచించారు. ఇప్పటికే నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, కొత్త మొక్కలు నాటడం, వాటి ఎదుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. పట్టణ సుందరీకరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం ఎంతో అవసరమని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని నిరంతరం సంరక్షించాలని కమిషనర్ స్పష్టం చేశారు. నగర దీపికలకు కేటాయించిన బాధ్యతల అమలును అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పచ్చని ప్రొద్దుటూరు నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## రోగులకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదు : ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, నవంబర్ 5, ( సీమ వార్త ):** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, వారిపట్ల సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. గురువారం ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. రోగులకు అవసరమైన స్కానింగ్, ఎక్స్‌రే పరీక్షలను ఆసుపత్రిలోనే నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు ఆసుపత్రులకు పంపకూడదని స్పష్టం చేశారు. వైద్యం కోసం వచ్చే పేద ప్రజల పట్ల సిబ్బంది మానవత్వంతో, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రోగులను ఇబ్బందులకు గురిచేసినా, వైద్య సేవల పేరుతో డబ్బులు వసూలు చేయాలని ప్రయత్నించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బద్వేలు శ్రీనివాసులరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు, టీడీపీ రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణం లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు

పోలింగ్ కేంద్రాలలో సిసి ఫుటేజ్ ఏర్పాటు

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు





**యాడికి నవంబర్ 5 ( సీమ వార్త )** యాడికి మండలం 14 గ్రామ పంచాయతీల పరిధిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. యాడికి సీఐ ఆర్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి భద్రతాను ఏర్పాటు చేశారు తాడిపత్రి డీఎస్పీ కూడా మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ పోలీసు బందోబస్తును పరిశీలించారు మండలంలోను గ్రామంలోనైనా గాని ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు యాడికి మండలం వ్యాప్తంగా 46, 575 ఓటర్లు ఉన్నారు. వారిలో 16, 597 మంది పురుషులు 14,932 మంది మహిళలు మండల వ్యాప్తంగా 67.69% ఓటింగ్ నమోదు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు అప్రమత్తంగా చాకచక్యంగా బందోబస్తు నిర్వహించినందుకు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా ఆస్తుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలి

: మున్సిపల్ కమిషనర్




**ప్రొద్దుటూరు, నవంబర్ 5, (సీమవార్త):** పట్టణంలోని ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలను కాపాడేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆదేశించారు. మున్సిపల్ స్థలాలను అక్రమంగా ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ పరిధిలోని మున్సిపల్ స్థలాలను గుర్తించి వాటికి రక్షణ కల్పించాలని, ఆక్రమణలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా బొల్లవరంలోని మున్సిపల్ స్థలం ఆక్రమణకు గురైనట్లు వచ్చిన సమాచారంపై స్పందించిన ఆయన, ఆక్రమణలను తొలగించి స్థలాన్ని వెంటనే పురపాలక సంఘం ఆధీనంలోకి తీసుకోవాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్‌ను ఆదేశించారు. ప్రజలకు చెందిన ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ సిటీ కృష్ణసింగ్, టౌన్ ప్లానింగ్ అధికారి జి. చంద్రమోహన్, టౌన్ సర్వేయర్ నాగరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న..."పుష్ప"శీ నేత "లక్కీ".



**గోరంట్ల నవంబర్ 05 సీమ వార్త** గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్లో గోరంట్ల మండల బీజేపీ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ మండలంలోని పులేరు పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వం పాఠశాల ఆవరణలో తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తద్వారా నచ్చిన నాయకుని ఎన్నుకునే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు.

## ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ బీకే ఫ్యామిలీ





**రొద్దం, నవంబర్ 05 (సీమవార్త):** మండలంలో గురువారం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి తన కుటుంబంతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన భార్య కమలమ్మ, తనయుడు సాయి కళ్యాణ్ తో కలిసి స్వగ్రామంలో ఓటు వేశారు. ఈ సందర్భంగా తన గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ చాలా బలంగా ఉందని, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని వంద శాతం నమ్మకం ఉందని తెలిపారు.

## ఉద్యమాల నుంచి ప్రజాసేవకు...

విద్యార్థి నాయకుడి నుంచి కౌన్సిలర్ వరకు... గంగాధర్ ప్రస్థానం

మొదటి ప్రయత్నంలోనే 343 ఓట్ల మెజారిటీతో గెలిచిన బీజేపీ అభ్యర్థి పోతుల గంగాధర్ యాదవ్



**తాడిపత్రి, నవంబర్ 5 సీమ వార్త:** తాడిపత్రి మున్సిపాలిటీ 25వ వార్డు ఎన్నికల్లో కూటమి అభ్యర్థి, బీజేపీ యువ నాయకుడు పోతుల గంగాధర్ యాదవ్ సంచలన విజయం సాధించారు. మొదటి ప్రయత్నంలోనే 343 ఓట్ల మెజారిటీతో గెలుపొంది తన సత్తా చాటారు. గంగాధర్ యాదవ్ ప్రస్థానం విద్యార్థి దశ నుండే ఏబీవీపీ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్) విద్యార్థి నాయకుడిగా ఉద్యమ బాట పట్టారు. విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేశారు. ఫీజుల సమస్య, హాస్టల్ వసతులు, కాలేజీల్లో సౌకర్యాల లేమి... ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడిన వ్యక్తిగా విద్యార్థుల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉద్యమాల్లోనే ప్రజల కష్టాలు తెలుసుకున్న గంగాధర్, అక్కడి నుంచి ప్రజాసేవ వైపు అడుగులు వేశారు. తాడిపత్రిలో 25వ వార్డులో ప్రతి వీధి తిరిగి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండే యువ నాయకుడిగా ప్రజల మనసు గెలుచుకున్నారు. ఎన్నికల్లో ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. యువకుడు, మన ఇంటి బిడ్డ అని ఆదరించి 343 ఓట్ల మెజారిటీతో కౌన్సిలర్ గా గెలిపించారు. ఫలితం రాగానే తాడిపత్రిలో కూటమి శ్రేణులు, ఏబీవీపీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ... "ఈ గెలుపు నాది కాదు, 25వ వార్డు ప్రజలది. విద్యార్థి నాయకుడిగా నన్ను ఆదరించిన ప్రజలు, ఇప్పుడు కౌన్సిలర్ గా ఆశీర్వదించారు. తాడిపత్రి 25వ వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారమే నా మొదటి లక్ష్యం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని అన్నారు. ఉద్యమ నాయకుడి నుంచి కౌన్సిలర్ వరకు గంగాధర్ ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకమని, రాజకీయం అంటే పదవి కాదు, సేవ అని ఆయన నిరూపించారని కూటమి నాయకులు, స్థానికులు పేర్కొన్నారు.

## పోలింగ్ ముగిసింది.. కానీ స్లిప్పుల వివాదం మొదలైంది!



**తాడిపత్రి, నవంబర్ 5 సీమవార్త** : తాడిపత్రి మండలం పెద్ద పోలమడ గ్రామంలో ఓటింగ్ ముగిసిన తర్వాత వెలుగులోకి వచ్చిన ఓ వీడియో ఇప్పుడు వివాదానికి దారితీసింది. వీడియోలో నేలపై పెద్ద సంఖ్యలో ఓటర్ స్లిప్పులు చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రతి స్లిప్పుపై ఓటరు ఫోటో, వివరాలు ఉన్నాయి.

ఈ స్లిప్పులను ఉపయోగించి వేరే వ్యక్తులు ఓట్లు వేసి, ఆ తర్వాత వాటిని అక్కడే పారేసినట్లుగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో స్లిప్పులు ఒకే చోట పడి ఉండటంపై గ్రామంలో చర్చ జరుగుతోంది. ఈ ఘటనపై ఎన్నికల అధికారులు విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సుండుపల్లిలో 68.92 శాతం పోలింగ్ నమోదు

**టి. సుండుపల్లి, నవంబర్ 5సీమ వార్త** మండల పరిధిలోని గురువారం నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో జడ్పీటీసీ స్థానానికి 68.92 శాతం పోలింగ్ నమోదు కాగా, ఎంపీటీసీ స్థానాలకు 62.90 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

సీమ వార్త తెలుగు దినపత్రిక

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల,పోలింగ్



**అమడగూరు సీమ వార్త నవంబర్ 5**అమడగూరు మండలంలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ మండలంలోని, ఎనిమిది ఎంపీటీసీ ఒకటి జడ్పిటిసి బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల పోలింగ్ గురువారం మండలంలో మొత్తం ఓటర్లు 23 238 ఓటర్లు సంఖ్య, అందులో 8491 ఫిమేల్ సంఖ్య వన్ 8 680 మంది ఆదర్శ్ వన్ మొత్తం ఓటర్లు సంఖ్య 17,172 ఓటు శాతం 73.89 శాతం ఓటర్లు ప్రశాంతంగా జరిగింది జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి సీఐ ఎస్ఐ భారీ పోలీస్ బందోబస్తు తో అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా విజయవంతంగా జరిగింది ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు సాయంకాలం ఐదు గంటల సమయం ముగించిన ప్రకారం ఈ విధంగా పోలింగ్ వార్డుల ప్రకారంగా జరిగింది

## కర్ణాటక నుంచి వచ్చి నచ్చిన నేతకు ఓటు వేసిన ...పాలెం ఫ్యామిలీ..!!



**నల్ల చెరువు నవంబర్ 05 సీమ వార్త.** ప్రజాస్వామ్యంలో తనకు లభించిన ఓటు హక్కు ద్వారా నచ్చిన నేతను ఎన్నుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు పాలెం సుధాకర్ ఫ్యామిలీ. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న స్థానిక జిల్లా పరిషత్ మండల పరిషత్ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో భాగంగా గురువారం నల్లచెరువు మండల కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు పాలెం సుధాకర్ కుటుంబ సభ్యులు భార్గవి, విశ్వ వికాస్ లు. కర్ణాటక రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలగా చేరుబడినప్పటికీ స్వగ్రామంలో తనకున్న ఓటును సద్వినియోగం చేసుకోవడం ఆ ఓటు ద్వారా నచ్చిన నేతను ఎన్నుకోవాలన్న లక్ష్యంగా బెంగళూరు నుంచి తన కుటుంబ సభ్యులతో నల్లచెరువు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## గోరంట్ల మండలంలో... 69.53% పోలింగ్.

....22 ఎంపీటీసీలు... 69 బూత్ లలో పోలింగ్.

.... 64,963 మంది లో....ఓటు హక్కు వినియోగించుకున్న 45,172 మంది ఓటర్స్.

.... చిన్నపాటి ఘటనల మినహా ప్రశాంతంగా గోరంట్ల మండలంలో పోలింగ్.

.... చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ శాఖ... ఊపిరి పీల్చుకున్న ప్రజానీకం.









**గోరంట్ల నవంబర్ 05 సీమ వార్త.** గోరంట్ల మండలంలో గురువారం మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా మండల ప్రజలు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిన్నపాటి సంఘటనలు మినహా గోరంట్ల మండల వ్యాప్తంగా ఎన్నికల ప్రశాంతంగా ముగిసాయి. ప్రధానంగా స్థానిక సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గట్టి బందోబస్తు నిర్వహించి యుహాత్మకంగా కట్టుదిట్టమైన భద్రత చేయడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల వ్యాప్తంగా ఉన్న 22 ఎంపీటీసీ, ఒక జడ్పిటిసి ఎన్నికల పోలింగ్లో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా 69 పోలింగ్ బూత్ లలో 64 963మంది ఓటర్లలో 69.53% లో భాగంగా 45 172 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా మండలంలోని మలసముద్రం, బూదిలి వంటి ప్రాంతాల్లో చిన్నపాటి సంఘటనలు మినహా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.ం

## ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌కు స్వస్తి పలుకుదాం..!!

.....పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరం కృషి చేద్దాం!!




పుట్టపర్తి నవంబర్ 5 సీమ వార్త.



.బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు "ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌కు నో చెప్పండి. అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తిలోని రెవెన్యూ భవన్, పి జి ఆర్ ఎస్ హాల్ సమీపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ప్రారంభించి, ప్లాస్టిక్ వ్యర్థాల నిల్వ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కంటైనర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానిని వివరిస్తూ, వాటి వినియోగాన్ని నివారించాలని, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ శశికళ , మండలి సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు. ప్రజలకు మా విజ్ఞప్తి ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా వస్త్ర సంచులను ఉపయోగించండి. ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్దేశించిన కంటైనర్లలోనే వేయండి. పరిశుభ్రమైన పరిసరాలు, కాలుష్యరహిత పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించండి. "ప్లాస్టిక్‌ను నివారిద్దాం -- పర్యావరణాన్ని కాపాడుదాం -- భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం!"

# విధి నిర్వహణలో ఉన్న విలేకరిపై సీఐ దౌర్జన్యం

నల్లమాడలో ఘటన.. ఏపీడబ్ల్యూజేఎఫ్ తీవ్ర ఖండన





**నల్లమాడ:నవంబర్05 (సీమ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న విలేకరిపై సర్కిల్ ఇన్స్పెక్టర్ దౌర్జన్యానికి దిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. నల్లమాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వ్యవహారశైలిపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.పోలింగ్ కేంద్రం వద్ద చోటుచేసుకున్న స్వల్ప ఘటనలను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కోశాధికారి, సీనియర్ జర్నలిస్టు బాబ్జాన్ చిత్రీకరిస్తుండగా అక్కడికి వచ్చిన సీఐ బయటకు వెళ్లాలంటూ దబాయించి, తోసివేసినట్లు సంఘం నాయకులు ఆరోపించారు. చిత్రీకరణ పూర్తిచేసుకుని వెళ్లిపోతానని చెప్పినా వినకుండా బలవంతంగా బయటకు పంపేందుకు ప్రయత్నించారని తెలిపారు.తాను ఓటర్లతో మాట్లాడటం లేదని, పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడం లేదని, నిబంధనలకు విరుద్ధంగా అక్కడ ఉన్న వారందరినీ బయటకు పంపాలని బాబ్జాన్ సూచించినప్పటికీ సీఐ పట్టించుకోలేదని పేర్కొన్నారు. తనను మాత్రమే ఎందుకు బయటకు పంపుతున్నారని ప్రశ్నించడంతో దాడికి యత్నించడమే కాకుండా, బయటకు వెళ్లకపోతే అంతు చూస్తానంటూ బెదిరించినట్లు ఆరోపించారు. అక్రిడిటేషన్ కార్డుతో పాటు ఇతర గుర్తింపు కార్డులను చూపించినా వాటిని లాక్కొని బెదిరించారని, అనంతరం కార్డును జేబులో పెట్టి పక్కకు తోసేశారని సంఘం నేతలు వెల్లడించారు. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రం వద్ద వివిధ ఘటనలు చోటుచేసుకుంటున్నా పట్టించుకోని సీఐ, తన విధులు నిర్వహిస్తున్న విలేకరిని ప్రశ్నించినందుకు దురుసుగా వ్యవహరించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనను ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివరామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. చలపతి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రతినిధుల విధులకు ఆటంకం కలిగించడం, బెదిరింపులకు పాల్పడటం తగదన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన పోలీసు అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన ప్రాదేశిక ఎన్నికలు..



....హిందూపురం నియోజకవర్గం లో...పురం లో 82.24, లేపాక్షి 81.57, చిలమత్తూరు..82.66

.....గోళాపురంలో స్వల్ప ఉద్రిక్తత.. పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాద





**హిందూపురం: నవంబర్ ఐదు సీమ వార్త.**ంహిందూపురం మండలంలో గురువారం నిర్వహించిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గంలో పోలింగ్ ముగిసే సరికి నమోదైన పోలింగ్ శాతం హిందూపురం 82.24,లేపాక్షి 81.57, చిలమత్తూరు..82.66 శాతం పోలింగ్ నమోదైంది. హిందూపురం మండల పరిధిలోని 15 ఎంపీటీసీ స్థానాలతో పాటు ఒక జడ్పీటీసీ స్థానానికి ఎన్నికలు నిర్వహించగా, మొత్తం 43,155 మంది ఓటర్లకు గాను 84.24 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు మండల ఎన్నికల అధికారి శివానంద నాయక్, ఎంపీడీవో దామోదరమ్మ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగినట్లు తెలియజేశారు. ప్రాదేశిక ఎన్నికల్లో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, పార్టీ ముఖ్య నాయకుడు వేణురెడ్డి ఎం. బీరేపల్లి మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారు ఓటు వేశారు. అయితే గోళాపురం గ్రామంలో అధికార పార్టీకి చెందిన కొంతమంది పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లి ప్రచారం చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, వేణురెడ్డి ఎన్నికల సరళిని పరిశీలించేందుకు గోళాపురం గ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలో కొంతమంది వారిని అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుని ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ ఆంజనేయులు మండల వ్యాప్తంగా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని మోహరించడంతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచారు. స్వయంగా సిబ్బందితో కలిసి పరిస్థితులను పర్యవేక్షిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఎన్నికల నిర్వహణలో డిప్యూటీ ఎంపీడీవోలు శివకుమార్, నారాయణతో పాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**వెయ్యి టీఎంసీల నీటిని సముద్రం పాలు చేసిన ఘనత రేవంత్ రెడ్డిది!**

**క్రాప్ హాలిడే ప్రకటిస్తే రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి**

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**కమలాపూర్ :** మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యంలో తరుగు పేరుతో అధికంగా కోతలు విధించకుండా, నిబంధనల ప్రకారం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. రైతులను కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులకు గురిచేయవద్దని స్పష్టం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంతో పాటు ఐదు మండలాలు, రెండు పట్టణాల్లో రైతులకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నీళ్లు లేక పదెకరాలు ఉన్న రైతులు ఐదెకరాలు, నాలుగెకరాలు మాత్రమే సాగు చేస్తున్నారు. ఐదెకరాలు ఉన్న రైతులు రెండు ఎకరాలు, ఎకరం మాత్రమే సాగు చేసుకునే దుస్థితి ఏర్పడింది. రైతులు పంటలు వేసుకోలేని పరిస్థితి రావడం అత్యంత బాధాకరం. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద 25 వేల క్యూసెక్కుల నీళ్లు సముద్రంలో కలుస్తున్నా కాళేశ్వరం నీటిని ఎందుకు ఎత్తడం లేదని ప్రశ్నిస్తున్నాం. ఈ లెక్కలు నా సొంతంగా చెబుతున్నవి కావు. కేంద్ర జల సంఘం (అవనిబితీజీశ్రీ చిజీబివతీ అనీఎఎతిబబతినీని) గణాంకాల ప్రకారం ఇప్పటికీ ఆన్‌లైన్‌లో 25 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం కనిపిస్తోంది. ఆ నీటిని లిఫ్ట్ చేసి ఉంటే హుజురాబాద్ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందేదని అన్నారు. గతంలో కేటీఆర్ తో కలిసి వేలాది మంది రైతులతో కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించి లక్ష క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. వెంటనే నీటిని లిఫ్ట్ చేసి రైతులకు అందించాలని కోరాం. అయినా ప్రభుత్వం పట్టించుకోకుండా నీటిని సముద్రం పాలు చేసింది. గోదావరి నుంచి సుమారు 750 టీఎంసీలు, కృష్ణా నుంచి 250 టీఎంసీల నీటిని వినియోగించుకోకుండా సముద్రం పాలు చేసిన ఈ ప్రభుత్వానికి రైతుల కష్టాలు కనిపించడం లేదా? కేసీఆర్ పాలనకు.. కాంగ్రెస్ పాలనకు తేడా రైతులకు స్పష్టంగా కనిపిస్తోంది. కేసీఆర్ గారు పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్కరోజైనా రైతులకు సాగునీటి సమస్య వచ్చిందా? 24 గంటల ఉచిత విద్యుత్ అందకుండా పోయిందా? రైతుబంధు అందని సీజన్ ఉందా? దురదృష్టవశాత్తూ రైతు చనిపోతే ఆ కుటుంబానికి రైతుబీమా కింద రూ.5 లక్షలు అందకుండా పోయాయా? రైతులు ఒక్కసారి గుండె మీద చేయి వేసుకొని ఆలోచించాలి. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు పుష్కలంగా నీళ్లు వచ్చాయి. 24 గంటల కరెంటు వచ్చింది. రైతుబంధు, రైతుబీమా అందాయి. మరి కేసీఆర్ గారు అధికారంలో నుంచి దిగిపోయిన తర్వాతే నీళ్ల సమస్యలు, కరెంటు కోతలు, యూరియా, డీఏపీ కొరతలు ఎందుకు వస్తున్నాయి?

ఏ పంట పండించినా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ బోనస్ ఏమైంది? రైతులకు ఇచ్చిన హామీలన్నీ బోగస్ మాటలుగానే మిగిలిపోయాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ క్రాప్ హాలిడే ప్రకటించడం ఏంటి? రైతులు పంటలు పండించకుండా చేసే అధికారం ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారు? కాళేశ్వరం ప్రాజెక్టుకు రోజుకు మూడు టీఎంసీల నీటిని ఎత్తే సామర్థ్యం ఉంది. ఇప్పటికీ సమయం మించిపోలేదు. ఈ క్షణం కూడా నీటిని లిఫ్ట్ చేసి రైతులకు అందిస్తే రైతులు మళ్లీ పంటలు వేసుకునే అవకాశం ఉంది. దయచేసి రాజకీయాలు చేయకండి. రైతుల జీవితాలతో చెలగాటం ఆడకండి. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని సాగునీటిని అందించాలి. హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్, ఇల్లంతకుంట, జమ్మికుంట, వీణవంక, హుజురాబాద్ మండలాలతో పాటు హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో రైతులకు వెంటనే సాగునీరు అందించాలి. క్రాప్ హాలిడే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఒకవేళ క్రాప్ హాలిడే ప్రకటిస్తే నష్టపోయే ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు. రైతుల పక్షాన, రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.